పత్రికా ప్రకటన - 2

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

తేదిః 23.07.201

మిస్ ఇండియా పర్‌ఫెక్ట్ 2014 గా ఎన్నికైన కరింనగర్ జిల్లా రామగుండంకు చెందిన రష్మి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును బుధవారం సచివాలయంలో కలుసుకున్నారు. మిస్ ఇండియా పర్‌ఫెక్ట్, మిస్ ఇండియా బ్యూటిఫుల్ ఐస్ అవార్డులను గెలుచుకున్నందుకు ముఖ్యమంత్రి ఆమెను అభినందించారు.

బిల్డర్స్ జేఏసి అధ్యక్షుడు సి.శేఖర్ రెడ్డి నాయకత్వంలో పలువురు బిల్డర్స్ జేఏసి నాయకులు ముఖ్యమంత్రిని కలిశారు. సిమెంట్ సరఫరా, ధరల విషయంలో బిల్డర్లు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చూపిన చొరవకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి బ్యాగుకు 20 నుండి 25 రుపాయల వరకు ధర తగ్గించడానికి చాలా సిమెంట్ కంపెనీలు అంగీకరించడం వెనుక ముఖ్యమంత్రి కృషి వున్నట్లు బిల్డర్లు తెలిపారు.

టియుడబ్ల్యూజె ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ నాయకత్వంలో జర్నలిస్టు నాయకులు ముఖ్యమంత్రిని కలిశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించాలని విన్నవించారు. వారి వినతికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

శాతావాహన యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వీరారెడ్డి రచించిన భాస్వరాలు కవితా సంపుటిని ముఖ్యమంత్రి కేసిఆర్ సచివాలయంలో ఆవిష్కరించారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ ముఖ్యమంత్రిని కలిసి నియోజకవర్గంలో చేపట్టాల్సిన పనుల గురించి విన్నవించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం.